## 7వ వార్డులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ ఇట్టేడి నర్సారెడ్డి బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ పండిత్ వినీత పవన్ ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపదలో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్టు తెలిపారు.



రూ.30 వేల చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్


అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

గురువారం 20 ఏప్రిల్ 2023


## నేడు బీర్కూర్‌కు స్పీకర్ రాక

నవతెలంగాణ-నసురుల్లాబాద్

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నేడు బీర్కూర్ మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 10 దామరంచ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు. అదే విధంగా సాయంత్రం 6 గంటలకు బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న ఇఫ్తార్ విందులో పాల్గొననున్నట్టు నాయకులు తెలిపారు. కావున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాగా బుధవారం బాన్సువాడ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో స్పీకర్ పాల్గొన్నారు. అంతకుముందు పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు.

# సమస్యలు మీటింగ్‌కే పరిమితం

- తర్వాత పరిష్కారం చూపడం లేదు
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు



హాజరైన సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తాము చెప్పిన సమస్యలు కేవలం సమావేశానికి పరిమితమవుతున్నాయని, వాటికి పరిష్కారం చూపడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మళ్లీ అవే సమస్యలు సమావేశంలో ప్రస్తావించాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపనప్పుడు సమావేశం నిర్వహించం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి కార్యాలయంలోని సమావేశపు గదిలో జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అంతకుముందు జెడ్పి కార్యాలయ స్థలంలో సుమారు 87 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యాపార సముదాయాన్ని జెడ్పి చైర్మన్, కలెక్టర్, మేయర్ నీతూకిరణ్‌లు లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సర్వసభ్య సమావేశానికి మొదటిసారిగా హాజరైనందుకు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వ్యవసాయ శాఖ, జిల్లా కోపరేటివ్, డిఆర్డిఏ, సివిల్ సప్లై, ఐసిడిఎస్, ట్రాన్స్కో, మైన్స్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బి, పంచాయతీరాజ్, డిఎంఅండ్హెచ్ఓ, పారిశ్రామలు, ఎస్సీ, ఎస్టీ, ఇరిగేషన్ శాఖ అధికారులతోనే సమావేశం నిర్వహించారు. మిగతా శాఖల అధికారుల తో చర్చించకుండానే సమావేశాన్ని 3 గంటలకే ముగించేశారు.

డిసిఓ సింహాచలం మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి సరిపడు తేమశాతం, వడ్లు విరిగిపోకుండా (నూక కాకుండా) ఉండేందుకు రైతులు చూసుకోవాలని, అందుకు రైతులకు రైతు కల్లాలు లేకపోవడంతో రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసి ట్రాక్టర్ల ద్వారా కుప్పలు చేసి ధాన్యాన్ని పంపించడంతో ఆ ధాన్యం నుక అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నందున రైతులు అనుకున్నంత ధర వచ్చే అవకాశాలు తక్కువ ఉంటాయని అన్నారు. రోడ్ల పైన ఆర బెట్టే ధాన్యాన్ని ట్రాక్టర్లతో కాకుండా మనుషులతో కుప్పలు చేసుకుంటే బాగుంటుందని, రైతులు కల్లలు నిర్మించుకుంటే బాగుండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైస్ మిల్లులలో సన్న రకం, దొడ్డు రకం వడ్లు తీసుకోవడం ఇబ్బంది పెడుతున్నారు అన్నాదానికి బదులిస్తూ అటువంటి సమస్యలు ఉంటే తెలియజేయాలని డీసీవో సూచించారు.

కోటగిరి జెడ్పిటిసి మాట్లాడుతూ కొత్తపల్లి సొసైటీలో జరిగిన సమస్యల పరిష్కరించలేదని ప్రశ్నించగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఎంక్వయిరీ చేస్తామని డీసీవో సమాధానం ఇచ్చారు.

రైతు రుణమాఫీ ఎంతవరకు పూర్తి చేశారని చందుర్ జెడ్పిటిసి అంబర్ సింగ్ అడిగినదానికి వ్యవసాయ శాఖ జిల్లా అధికారి తిరుమల ప్రసాద్ బదులిస్తూ ఇప్పటివరకు 38వేల వరకు రుణం తీసుకున్న రైతుల రుణమాఫీ పూర్తి చేసినట్టు సమాధానం ఇచ్చారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు, ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, అంగన్వా టీచర్లకు బోధన్ డివిజన్‌లో నిర్వహించిన సమావేశానికి ప్రోటోకాల్ పాటించలేదని ఎడపల్లి జెడ్పీటీసీ రజిత యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా సమావేశానికి హాజరైన మహిళలకు, ఏమాత్రం గౌరవించకుండా కుర్చోవడానికి కూర్చిలను కూడా ఏర్పాటు చేయకుండా అగౌరవ పరిచారు అని ఆరోపించారు. అదేవిధంగా గత నెల మార్చి 1, 2, 3న సమ్మె నిర్వహించారు. వారికి ఏవిధంగా వేతనం చెల్లించారని జెడ్పిటిసి ప్రశ్నించగా ఫిబ్రవరి నెలకి సంబంధించిన వేతనమే రావడం జరిగింది. కానీ మార్చి నెల వేతనం ఇప్పటికే రాలేదని ఐసిడిఎస్ అధికారిణి బదులిచ్చారు.

(జిజిహెచ్) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విన్న సెంటర్ పేషంట్లకి ప్రత్యేకంగా ఐడి కార్డులను ఏర్పాటు చేసి వారికి లిఫ్ట్‌ను ఏర్పాటు చేయాలని జడ్పీ చైర్మన్ జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఆదేశించారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ధాన్యం సేకరణ కోసం జిల్లా వ్యాప్తంగా 467 కొనుగోలు కేంద్రాలు నెలకొల్పి, 9లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కడ్తా, తరుగు పేరుతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని సభ్యులకు భరోసా కల్పించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జెడ్పి సభ్యులను కోరారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో గత డిసెంబర్ 2021, జనవరి 2022లో కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతాంగానికి ప్రభుత్వం తరఫున మంజూరైన నష్టపరిహారం పంపిణీ జరుగుతోందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల తాకిడితో దెబ్బతిన్న పంటల వివరాలను కూడా ప్రభుత్వానికి పంపించామని వివరించారు. కొత్తపల్లి సహకార సంఘంలో అవినీతి అక్రమాలు జరిగాయని సభ్యులు ఆరోపించగా, సమగ్ర విచారణ జరిపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇసుక, మొరం తవ్వకాల ద్వారా సమకూరే సీనరేజీ నిధులను నిబంధనల మేరకు స్థానిక సంస్థలకు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పనులను రైతులకు ఉపయుక్తంగా ఉండేలా చేపట్టాలని, చెడిపోయిన కరెంటు స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించాలని, విరివిగా పండ్ల మొక్కలు నాటించాలని సభ్యులు సమావేశంలో కోరారు. సమావేశంలో జెడ్పి సీఈఓ గోవింద్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి నినాదాలు చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు, పోడు రైతులు

## పోడుకు పట్టాలు ఇవ్వకపోతే జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోడు రైతుల ర్యాలీ

నవతెలంగాణ-జుక్కల్

పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తే 161 జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సురేశ్ గొండ హెచ్చరించారు. జుక్కల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పోడు భూముల లబ్ధిదారులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ చేపట్టారు. పోడు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో పోడు రైతులు ముప్పై, నలభై ఏండ్లుగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అసైన్డ్ పట్టాపాస్ పుస్తకాలు సుమారు 2000 మందికి మొత్తం 1600 ఎకరాలు ఇచ్చినట్టు తెలిపారు. తాత ముత్తాతల నుంచి వంశపారంపర్యంగా కబ్జాలో ఉండి పంటలు పండించుకుంటున్నట్టు తెలిపారు. ఇవి తప్పా వేరే భూములు కూడా వీరికి లేవని, రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. జాయింట్ సర్వే చేశారు. ఎఫ్ఆర్సీ కమిటీ వేసి గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను గుర్తించించారు. పట్టా పుస్తకాలు ఇస్తామని చెప్పి గత ఐదు నెలలు గడుస్తున్న అధికారుల, పాలకుల నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. వెంటనే పట్టాలు అందజేయాలని, లేకుంటే వేలాది మంది రైతులతో జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు అడెప్ప సాయగొండ, మోతీరామ్, విఠల్, సాయిలు, కాశీరామ్, లక్ష్మీబాయి, గంగవ్వ, గోదావరి, నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## రెండు స్కూళ్లకు నోటీసులు

**కొత్త పేర్లతో అడ్మిషన్లు చేస్తే చర్యలు : డీఈవో**

నవతెలంగాణ-కంఠేశ్వర్

కొత్త పేర్లతో అడ్మిషన్లు తీసుకుంటున్న రెండు స్కూళ్లకు డీఈవో దుర్గాప్రసాద్ బుధవారం నోటీసులు జారీ చేవారు. బోధనలోని సాయి కాన్వెంట్ పాఠశాల వారు శ్రీ చైతన్య పాఠశాలగా, ఆర్మూర్‌లోని నరేంద్ర స్కూల్ వారు ఆల్ ఫోర్స్ నరేంద్ర స్కూల్ పేరిట నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్స్ జరుపుతున్నారని విద్యార్థి సంఘాలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆ రెండు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు పాత పాఠశాల పేరుతో అడ్మిషన్లు చేయాలని ఆదేశించారు. కొత్త పేర్లతో గనుక అడ్మిషన్లు చేస్తే ఆ పాఠశాలలను మూసివేసేందుకు కూడా ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు.

### సొంత ఆటో కొనలేక

## ఆటోలు చోరీ

- నలుగురు దుండగుల అరెస్ట్.. మూడు ఆటోలు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆటోలు

నవతెలంగాణ-లింగంపేట్

కిరాయి తీసుకొని ఆటో నడుపుతుండగా.. వచ్చిన ఆదాయంలో కొంత మేర కిరాయికే వెళ్తుండటంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సొంత ఆటో ఉంటేనే అధిక ఆదాయముంటదని భావించారు. అయితే సొంత ఆటో కోసం కొత్త ఆటోలను చోరీ చేసి చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. చోరీలకు పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి మూడు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శంకర్ బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లింగంపేట్‌లోని మెంగారం గ్రామానికి చెందిన కంచర్ల బాలాగౌడ్ ఆటోను ఎవరో గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారని ఈ నెల 9వ తేదీనా ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ పుటేజీల ద్వారా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలను వెల్లడించారు. ఎల్లారెడి లోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సింది సారయ్య ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా హైదరాబాదులోని మల్కాజిగిరికి వెళ్లి అక్కడ కిరాయికి ఆటో తీసుకొని నడుపుకునేవాడు. అక్కడే గణేశ్, శ్యామ్ పరిచయం కాగా స్నేహితులైయ్యారు. గణేష్, చింది సారయ్య కిరాయి ఆటోలు నడుపుతుండగా.. కిరాయి పోను వచ్చే డబ్బులు వారికి సరిపోవటం లేదు. ఎలాగైనా సొంత ఆటో తీసుకోవాలని అనుకున్నారు. అయితే జనవరి నెలలో సారయ్య భార్య కళ్యాణి అతనితో గొడవపడి సంగారెడ్డికి వెళ్లిపోయినది. దీంతో కల్యాణికి నచ్చజెప్పేందుకు సారయ్య, గణేశ్ సంగారెడ్డికి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వచ్చే సమయంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఒక కొత్త ఆటో పార్క్ చేసి ఉండటంతో చోరీ చేసి మల్కాజ్‌గిరికి తరలించారు. పాత నెంబర్ ప్లేట్ తీసి కొత్త నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం సారయ్య తన కుటుంబ సభ్యులతో సహా దొంగతనం చేసిన ఆటోతీసుకొని లక్ష్మాపూర్‌కు వచ్చి ఇక్కడే ఆటో నడుపుతున్నారు. తన ఆటో ఓనర్ తీసుకున్నాడని, తనకూ ఓ ఆటో చూడాలని గణేశ్.. సారయ్యకు అడిగాడు. మెంగారం సమీపంలో ఒక ఆటో ఉందని అది రోడ్డు పక్కనే పార్క్ చేసి ఉంటుందని చెప్పి చోరీ చేసి తీసుకెళ్లేందుకు మరో ఇద్దరిని తీసుకురమ్మని చెప్పాడు. దీంతో గణేశ్.. శ్యామ్ అలియాస్ చింటూ గోగురాజు అలియాస్ లడ్డీ రాజు, అజయ్ తీసుకొని వచ్చి ఆటోను చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు నలుగురు దుండగులను అరెస్ట్ చేసి మూడు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో సహకరించిన సిబ్బందిని ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అభినందించి రివార్డు ప్రకటించారు.

## లింగంపల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు సర్పంచ్ బండి రాజయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాగవ్వ, ఉపసర్పంచ్ రవి, గ్రామ పెద్ద లింగు రాజన్న, వెలుగు సమైక్య అధ్యక్షురాలు భుచమ్మ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భీమన్న, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్, వైద్య సిబ్బంది అమిత, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల చెరువుల సందర్శన

- నవతెలంగాణ కథనంతో అధికారుల పర్యటన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నవతెలంగాణ పత్రికలో ఆదివారం ప్రచురితమైన 'చేపలు పెంచుమంటారు.. పట్టించుకోరు' అనే శీర్షికతో చేపల పెంపకం కోసం చెరువులు తవ్వుకున్న రైతుల ఇబ్బందులు వెలుగుతీసుకు రావడంతో అధికారులు క్షేత్రస్థాయి పర్యటకు వచ్చారు. జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వర్ధ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ మత్స్యశాఖ అధికారులు బుధవారం దుర్కి శివారులో ఉన్న చేపల చెరువును సందర్శించారు. చేపల చెరువు తవ్విన రైతు షాదుల్లాను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు చెరువుల్లో చేపలు పెంపకం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ డివిజనల్ మత్స్య శాఖ అధికారి డోలి సింగ్ మాట్లాడుతూ జిల్లా అధికారి ఆదేశాల మేరకు నేడు దుర్కి శివారుకు వచ్చి చెరువులను పరిశీలించినట్టు తెలిపారు. వ్యవసాయంతో పాటు చేపల పెంపకం పై రైతులు ఆసక్తి చూపాలన్నారు. చేపల చెరువులు తవ్వే రైతులు ముందుగా తమ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీ సైతం అందజేయ నున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి మత్స్యకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నదన్నారు.



అధికారికి చేపల చెరువు సమస్యలపై వివరిస్తున్న రైతు

ఈ సందర్భంగా రైతు షాదుల్లా మాట్లాడుతూ తమ సమస్యను జిల్లా అధికారుల వరకు తీసుకెళ్లిన నవతెలంగాణ పత్రికకు ధన్యవాదాలు తెలిపారు. వీరి వెంట అసిస్టెంట్ మత్స్యశాఖ అధికారి సాజిద్, రైతు షాదుల్లా తదితరులున్నారు.

### భూమిలేని నిరుపేదలకు

# ప్రభుత్వ భూములు పంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్



మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-గాంధారి

భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం భూములను ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. గాంధారి మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూమిలేని నిరుపేదలు చాలామంది ఉన్నారని అలాంటి పేదలను గుర్తించి ప్రభుత్వ భూములను కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూమిని కొందరు పెద్దలు ఆక్రమించుకొని బోగస్ పట్టాలు చేసుకున్నారని అలాంటి బోగస్ పట్టాలు వందలాది ఎకరాల భూములు ఉన్నాయని అలాంటి భూముల ను గుర్తించి వారు పొందిన పట్టాలను రద్దుచేసి అర్హులైన నిరుపేదలకు భూమిని పంచాలని డిమాండ్ చేశారు. కొందరు అసైన్డ్ భూములను పేదల నుండి కొని దాని పక్కన ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి బోగస్ పట్టాలు చేసుకున్నారని అలాంటి బోగస్ పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇప్పటికే పేదవారికి భూమికోసం అనేక పోరాటాలు చేసిందని ఇంకా చేస్తుందని దానిలో భాగంగానే గాంధారి మండలం మండలంలో పోరాటాలు చేసిందని అనేకమంది పేదలు భూమిలేని వారు ఉన్నారని వారికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోడు రైతులు వేలాది మంది ఉన్నారని గత కొన్ని సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారుల ఇబ్బందులతో వ్యవసాయం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి భూములను గుర్తించి పోడు రైతులకు అందరికీ పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ, రైతు సంఘం ఇతర సంఘాలను కలుపుకొని పేదల పక్షాన భూమి కోసం పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరామ్ నాయక్, జిల్లా నాయకులు కమ్మరి సాయిలు, మధు, మల్లేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కోడి పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో భాగంగా పెరటి కోళ్ల పెంపకం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీపీ గాల్ రెడ్డి కోళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ మొదటి రకం రూ.1080 చెల్లించిన రైతుకు ఆరు వారాల 45 కోడి పిల్లలు, రెండవ రకం రూ.600 చెల్లించిన రైతుకు ఆరు వారాల 25 కోడి పిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు వివరంచారు. కార్యక్రమంలో సర్పంచ్ తునికి వేణు, జడ్పీటీసీ పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, ఎంపీటీసీలు చంద్రకళ రాములు, సువర్ణ ప్రభాకర్, పశు వైద్య సిబ్బంది సురేష్, సాయికుమార్, నాయకులు కనకరాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్/వర్ని

సాలూర మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మమత నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకగా దుస్తులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ సాలూర షకీల్, సర్పంచ్ అమీర్, ఆర్ఐ గంగాధర్, సర్పంచ్‌లు గంగాధర్, బుజ్జి, వెంకట్ పటేల్, ఎస్కే జాఫర్, రహిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**వర్ని :** మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ గంగవ్వ చేతుల మీదుగా ముస్లింలకు బుధవారం రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లర్లు బాధ్యత మరవొద్దు

- కోటా బియ్యం వెంటనే పంపాలి
- రైస్‌మిల్లు యజమానులకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



చెక్‌పోస్టు వద్ద సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-కోటగిరి

రైస్‌మిల్లర్లు తమ బాధ్యత మరవొద్దని, కోటా ప్రకారం బియ్యం గోదాములకు తరలించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని రైస్ మిల్లును బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. రైస్‌మిల్లులోని స్టాక్ వివరాలు తెలుసుకొని, పది రోజుల్లో ప్రభుత్వానికి పంపవలసిన బియ్యం పంపాలని, కాలయాపన చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రతి రోజు వరి ధాన్యపు కొనుగోలు వివరాలు అందజేయాలని తహసీల్దార్ శ్రీకాంత్‌రావుకు ఆదేశించారు. రోజు రైస్ మిల్లును పరిశీలించి వివరాలు అందజేయాలన్నారు. రైస్ మిల్ యజమానులు రైతుల పట్ల చిన్నచూపు చూస్తే సహించేది లేదని, ఎటువంటి ఫిర్యాదు వచ్చిన తక్షణమే స్పందించాలని, రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్ పాల్గొన్నారు.

### ఇతర రాష్ట్రాల ధాన్యం రానీయొద్దు

కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్ చెక్‌పోస్టును బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ రాజేశ్వర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఇతర రాష్ట్రాల ధాన్యం లారీలు జిల్లాలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీ చేయాలని తహసీల్దార్ విజయలక్ష్మికి ఆదేశించారు. అంతకు మునుపు కొడిచెర్ల గ్రామంలోని 64/3 సర్వేనెంబర్‌లో సమస్య ప్రజావాణికి రావడంతో స్థలాన్ని పరిశీలించి సర్వే పూర్తి చేయాలని, పూర్తి సమాచారంతో అధికారులు వారం రోజుల్లో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## ఉదర పోషణకు యాచన

**జంగంలా పగటివేషధారణ**



వేషధారణలతో యాచన

భోళాశంకరుడి నిరాడంబరత, బసవేశ్వరుడి మతసామరస్యం పునికిపుచ్చుకున్న సంచార జంగం కులస్తులు.. ఉదర పోషణకు పగటివేష ధారణతో యాచక సాంప్రదాయం కొనసాగుతూనే ఉంది. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రంలో గణేష్ బస్మాసురుడిగా, శ్రీనివాస్ అర్జునుడిగా వేషధారణతో రామాయణం, మహాభారతం, యక్షగానం, సత్య హరిశ్చంద్రుని పురాణ గాథలతో శ్రీరాముడి, శివుడి గుణగణాలను జంగం కథలతో ధర్మ ప్రచారమే ఆశయంగా మెడలో లింగాన్ని ధరించి నుదుట విభూతితో సంవత్సరానికి ఒకసారి గ్రామాల్లో దర్శనమిస్తుంటారు. వీరు తెలంగాణ ప్రాంతంలో మెదక్, మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ లో సైతం నివసిస్తున్నారు. జంగం కులస్తులు శివ భక్తులు కావడంతో శివాలయాల్లో పౌరహిత్యం చేస్తున్నా డొక్కనిండటం లేదని రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో శివాలయాలు ఉన్న అందులో ధూపదీప నైవేద్యాలకు నోచుకున్నవి అతి తక్కువ కావడంతో వీరి కడుపునిండకా పగటివేషధారణతో గ్రామ గ్రామాన సంచారులుగా తిరుగుతూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల 36 కులాలను ఎంబీసీలుగా గుర్తించినా వారి పరిస్థితులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నదానికి జంగం కులస్తులే ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

జాదవ్ శరత్. నవతెలంగాణ, నవీపేట్. నిజామాబాద్.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ రికవరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో అంగన్వాడి ప్రాంతంలో ఖానాపూర్‌కు చెందిన గాండ్ల రాజు సెల్‌ఫోన్ ఈనెల 18 పోగొట్టుకున్నాడు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ రికవరీ చేసి నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ప్రవీణ రాజుకు బుధవారం అందజేశారు. సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆనెంబర్ www.ceir.gov.in వెబ్సైటులో పొందుపర్చారు. 24 గంటల్లోసెల్‌ఫోన్‌ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జీ పోలీస్ కమిషనర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆనెంబర్‌ను వెబ్‌సైటులో పొందపర్చాలన్నారు. అదనపు డిసిపి (ఎఆర్) గిరిరాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి (అడ్మిన్) జి. మధుసుదన్ రావు, నిజామాబాద్ ఎసీపి కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఐటి కోర్ ఇంచార్జీ సిఐ ఎమ్.డి ముఖీద్ పాషా, టౌన్ సిఐ వెంకటనారాయణ, టౌన్ 3. ఎస్ఐ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట మరమ్మతు పనులు పరిశీలన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేసుపల్లి-పడకల్ చెరువు కట్ట మన మరమ్మతు పనులను నీటిపారుదల శాఖ నుండి చీఫ్ ఇంజనీర్ మధుసూదన్, సూప రింటెండెంట్ ఇంజనీర్ బద్రి నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్ నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిద్ధార్థ,వర్క్ ఇన్‌స్పెక్టర్ వసంత్ పర్యవేక్షించారు. వర్షాకాలం ప్రారంభం కాక ముందే దశలవారీగా పనులు పూర్తిచేసి చెరువు నీటి నిలువలు కాపాడాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేశ్ పల్లి గ్రామ సర్పంచ్ మైదం మహేశ్వర్,ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్,ఎంపిటిసి సభ్యులు మున్నూరు గంగాధర్, వార్డు సభ్యులు గంగ మురళి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ , కేశ్ పల్లి గ్రామవీడిసి సభ్యులు పాల్గొన్నారు .

# మధ్య దళారులను ఆశ్రయించొద్దు

- ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్..
- మద్దతు ధర ఇచ్చేందుకే కొనుగోలు కేంద్రాల

ఏర్పాటు :ఎంపీపీ లోలపు గౌతమి

నవతెలంగాణ-డిచ్‌పల్లి/కమ్మర్‌పల్లి



డిచ్‌పల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్



కమ్మర్‌పల్లి : కొనుగోలుకేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీపీ

వరి ధాన్యాన్ని మధ్య దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చివరి గింజా వరకు వరి ధాన్యం ను కోనుగోలు చేస్తుందని ఉమ్మడి జిల్లాల ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి,డిచ్ పల్లి మండలంలోని సుద్ద పల్లి గ్రామాలలో ఐడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పల్లి లో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, సుద్ద పల్లి లో ఎంపిపి గద్దె భూమన్న, సర్పంచ్ పానుగంటి రూపా సతిష్ రెడ్డి, నరేష్,డిచ్ పల్లి సహకార సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ లతో కలిసి నేల కోల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లు ఎంబడి సంతోషం, బాబు రావు, ఉప సర్పంచ్ గంగారం,గోల్ల శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ ఆరేపల్లి చిన్న గంగారం, బాలమల్లి సాయిలు వార్డు సభ్యులు గణేష్, గంగాధర్, మండల బీఅర్ఎస్ ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పులి వసంత, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:**పంటకు మద్దతు ధర ఇచ్చి ధాన్యాన్ని సేకరించేందుకే ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అన్నారు. బుధవారం మండలంలోని అమీర్ నగర్, నర్సాపూర్ గ్రామాల్లో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో అమీర్ నగర్ సర్పంచ్ పుప్పాల గంగాధర్, ఇనాయత్ నగర్ సర్పంచ్ సునావత్ లస్కర్, నర్సాపూర్ సర్పంచ్ పెండే ప్రభాకర్, కోనా సముందర్ సింగిల్విండో చైర్మన్ సామాబాపు రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, ఉపసర్పంచ్ జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రకాష్, మాజీ ఎంపీపీ కౌసల్య, రాజేందర్, సీసీ లు శ్రీనివాస్, పీర్యా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాలపల్లి మార్కెట్లో ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ రాథోడ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు, త్రి చక్ర (ఆటోలు) వాహనదారులు, ఫోర్ వీలర్స్ (కార్లు నాలుగు చక్రాలు ఆపైన) వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, మాస్కు ధరించాలని, వాహన ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలి, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఆటోలకు వెనుక భాగంలో తెరిచి ఉండేలా చూసుకోవాలని ట్రాఫిక్ పోలీసుల ద్వారా కేటాయించిన నంబర్లు తప్పకుండా ఉంచాలన్నారు. పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని తెలిపారు. సీట్ బెల్ట్ వాడాలని, కార్లకు బ్లాక్ గ్లాసులను వాడొద్దని అన్నారు. నంబర్ ప్లేట్ తొలగించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే మూడుసార్లు జరిమానాలు విధించి నాలుగోసారి కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుమారు 25 మందికి పైగా వాహనదారులతో పాటు ట్రాఫిక్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సన్నాహక సమావేశం



ఆహ్వాన పత్రాలు అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ సక్కారం అశోక్ అధ్యక్షతన కంటి వెలుగుపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి మే 15 వరకు గ్రామంలో కంటి వెలుగు కంటి పరీక్షల శిబిరం నిర్వహించనున్నారు. అందులో భాగంగా వైద్య సిబ్బందికి, గ్రామంలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు కంటి వెలుగుపై చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ చింత సత్య నారాయణ అవగాహన కల్పించారు. ప్రజలు కంటి వెలుగు శిబిరానికి వచ్చేలా సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సర్పంచ్ సక్కరం అశోక్ ఆధ్వర్యంలో పలువురికి కంటి వెలుగు శిబిరానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి మనోహర్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పోషన్న, సాగర్, గణేష్, లావణ్య, సరదా, నీలిమ, ఏఎన్ఎం అరుణ, నాయకులు రమేష్, ఆర్.పి రాజు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు

## కోస్లీలో రంజాన్ తోఫాల పంపిణీ

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కోస్లీలో మైనార్టీ కుటుంబాలకు సర్పంచ్ నీలేష్ కుమార్ రంజాన్ పండుగ తోఫాలను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హరీష్, బి ఆర్ ఎస్ నాయకులు గంగాధర్, విట్టల్, జానీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

నవతెలంగాణ కమ్మర్ పల్లి



విరాళం అందజేస్తున్న పన్నాల రవీందర్

మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన పన్నాల రవీందర్ రూ. లక్ష విరాళం అంద జేశారు. బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. దాత రవీందర్ ను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చంద్రశేఖర్, సున్నం మోహన్, హెూటల్ రఘు, పెంట కిషన్, తీగల హరీష్, మణికంఠ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూంలకోసం ఉద్యమిద్దాం

- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పేదలకు డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని, స్థలం ఉన్న వరకి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనీ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మామిడిపల్లి లోని కెనాల్ బౌండరీ లో ప్రచారం చేశారు. సబ్ డివిజన్ కార్యదర్శి బట్టు కిషన్ ఆధ్వర్యంలో కాలనీలో ప్రచారం చేసి మాట్లాడారు. కెనాల్ బౌండరీ కాలనీలో ప్రజా పంథా ఆధ్వర్యంలో నిరుపేదలకు భూములు ఇప్పించారన్నారు. వీటిని కాపాడుకోవడానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. డబుల్‌బెడ్‌రూంలు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం పోరాటం చేయనున్నట్టు తెలిపారు. పేదలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజా పంథా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వి.ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి బి, దేవరం, యువజన సంఘం కార్యదర్శి తూర్పటి శ్రీనివాస్, సబ్ డివిజన్ నాయకులు, ముత్తెన, శేఖర్, నరేందర్, నజీర్, బొట్ల రాజు, దుర్గాప్రసాద్, అనిల్ కుమార్, నవీన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలి

- క్షత్రియ విద్యా సంస్థల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్



విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న అల్జాపూర్ దేవేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని క్షతియ విద్యాసంస్థల సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ అన్నారు. మండలంలోని చేపూరు గ్రామ శివారు క్షత్రియ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చేరబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు స్వాగతం పలికారు. తల్లిదండ్రులు, గురువులకు సమాజాన్ని గౌరవిస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుజాత, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నోటీసులు అందజేసిన తహసిల్దార్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కోటార్మూర్‌లో 63వ జాతీయ రహదారి పక్కన నిజాంసాగర్ కాలువ స్థలంలో అక్రమ నిర్మాణాలు, కాలువ స్థలంలో అక్రమ చొరబాట్లకు గాను నలుగురికి నోటీసులను అందజేసినట్లు తహసిల్దార్ వేణుగోపాల్ గౌడ్ బుధవారం తెలిపారు. కోటార్మూర్ లోని నిజాంసాగర్ కాలువ స్థలంలో కోర్టు ఆదేశాలను ధిక్కరించి అక్రమ చొరబాట్లు, కాలువ స్థలంలో తొమ్మిది మీటర్లు ఆక్రమించి నిర్మాణాలు చేశారని తెలిపారు. వీటిపై నీటిపారుదల శాఖ అధికారుల అభ్యర్థన మేరకు మట్ట శ్రీనివాస్, బొగడ మీది బాజన్న, గుండు సాయన్న, కొట్టాల గంగాధర్‌కు ఎంక్రోచ్ మెంట్ ఎవిక్షన్ నోటీసులు అందజేసినట్లు చెప్పారు.

# తిర్మన్‌పల్లి జామ మజిద్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఎన్నికైన నూతన కమిటీ

ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని జామ మజిద్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా అహ్మద్ ఖురేషీ, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ గఫర్ (టెంట్), ఉపాధ్యక్షులుగా గఫర్ ఖురేషీ, క్యాషియర్ గా షేక్ ఐజాజ్ లతో పాటు 10మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి షబ్ -ఏ-ఖాదర్‌ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు సమావేశం అయి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ వచ్చే ఏడాది రంజాన్ షబ్ -ఏ-ఖాదర్ వరకు ఉండనున్నట్టు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా మోయిజ్ ఖురేషీ, ఫయాజ్, షేక్ జునైద్, షేక్ ఇమ్రాన్, షేక్ సద్దాం, జమీర్ ఖురేషీ, జైనోద్దీన్, యూనస్, సలీమ్, ఇమ్రాన్ ఖురేషీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అహ్మద్ ఖురేషీ మాట్లాడుతూ మజిద్ అభివృద్ధి కి అందరితో కలిసి కృషి చేస్తానని, అధ్యక్షులుగా ఎన్నుకున్న ముస్లిం సోదరులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు షబ్ -ఏ-ఖాదర్ ను పురస్కరించుకుని మస్ జిద్ లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖురాన్- షరిఫ్‌ను పూర్తి చేసుకున్న పలువురు చిన్నారులకు పుల మాలలతో సన్మానించి మెమొంటులను, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో మండల కో అప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, తాజా మాజీ అధ్యక్షులు అన్వర్ ఖురేషీ, సైయ్యద్ నయీమ్, అబ్దుల్ హమీద్, మాజిద్‌తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఓపెన్‌హార్ట్ సర్జరీ విజయవంతం

- గుండె వైద్య నిపుణులు డాక్టర్ వల్లాల కార్తీక్ వైద్య బృందం వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్



సర్జరీ చేసిన పేషెంట్‌తో వైద్యులు

నగరం లోని ఎల్లమ్మగుట్టలో గల మెడికవర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా రాష్ట్రంలోనే (హైదరాబాద్ మినహా )మొట్టమొదటి సారిగా ఛాతి మధ్యలో పెద్ద కోత కోసి చేసే బైపాస్ సర్జరీ (ఓపెన్ హార్ట్ సర్జరీ )ని కేవలం చిన్న కోత తోనే ప్రముఖ బైపాస్ సర్జరీ (గుండె) వైద్య నిపుణులు డాక్టర్ వల్లాల కార్తీక్ వైద్య బృందం కృషితో గుండె సర్జరీ ని విజయవంతంగా నిర్వహించినట్టు గుండె సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ వల్లాల కార్తిక్ బుధవారం తెలిపారు. వర్ని మండలం సిద్ధాపూర్ చెందిన గంగాసింగ్(30) గుండె దడ, ఆయాసం (దమ్ము)తో గత కొన్ని రోజులుగా బాధ పడుతూ మెడికవర్ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. గుండెగదుల మధ్యలో కవాటం కుంచించుకు పోవడాన్ని గుర్తించామన్నారు. దాదాపు 5లక్షలు ఖర్చుతో కూడుకున్న సర్జరీని పెన్ హార్ట్ (గుండె)సర్జరీ ద్వారా చేసినట్టు తెలిపారు. సమావేశంలో డాక్టర్ వను, డాక్టర్ సందీప్ రావ్, డాక్టర్ రవికిరణ్ డాక్టర్ యజ్ఞ మేనేజ్మెంట్ స్వామి శ్రీనివాస్ శర్మ, వినయ్ పాల్గొన్నారు.

# మహిళలందరూ హక్కుల కోసం పోరాడాలి

- మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు మొగ్లి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు మొగ్లి

మహిళలందరూ హక్కుల కోసం పోరాడాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు మొగ్లి అన్నారు. కాంగ్రెస్ భవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్య, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు మోగ్లి హాజరయ్యారు. ఆమెను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సన్మానించి ఆహ్వానించారు. అనంతరం జిల్లా, నగర, మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ.. మహిళలకు అన్యాయం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మహిళలందరూ గలం విప్పాలని అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని, అన్ని రంగాలలో మహిళలు ముందు ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు మహిళల కోసం చేసిందేమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మర్చిపోయిందని తెలిపారు. పేదల అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేయలేదని అన్నారు. ఆదానికి మోడీకి ఉన్న సంబంధంపై ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యకు పూనుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటికి ఒక ఉద్యోగం, నిరుద్యోగ భృతి అని చెప్పి మోసం చేసిందని, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, దళితులకు మూడెకరాల భూమి మాట మర్చిపోయిందని అన్నారు. జీఎస్టీ పేరుతో నిత్యావసరాల ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇల్లు లేని పేదలకుఐదు లక్షల రూపాయలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మల్లిక,పద్మసరోజ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# న్యాయ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- న్యాయ విద్యపై అవగాహన

నవతెలంగాణ-డిచ్‌పల్లి



తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ అసోసియేట్ ప్రొఫెసర్ జెట్లింగ్ ఎల్లోసా అధ్యక్షతన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ముగ్గురు న్యాయాదీశులతో విద్యార్థులకు న్యాయవిద్య, న్యాయ శాఖలో భవిష్యత్తు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ జెట్లింగ్ ఎల్లోసా మాట్లాడుతూ న్యాయ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. సంగారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్ రాధాకృష్ణ చౌహాన్ ప్రసంగిస్తూ న్యాయస్థానాలలో కంప్యూటీకరణ ద్వారా సత్వర న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సీనియర్ న్యాయమూర్తి జీవి మహేష్ నాథ్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా చెన్నూరు జూనియర్ సివిల్ జడ్జి సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ న్యాయ విద్యను అభ్యసించానని తెలిపారు. సదస్సుకు హాజరైన ముగ్గురు న్యాయమూర్తులు తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో పిహెచ్ డి రిసర్చ్ స్కాలర్లుగా ఉంటూ తమతమ గ్రంథాలను యూనివర్సిటీ కి సమర్పించారు. సదస్సులో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అకాడమిక్ కన్సల్టెంట్ రామలింగం వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సయ్య, న్యాయ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల కమిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నపం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



బాజిరెడ్డిని సన్మానిస్తున్న మున్నూరుకాపులు

మండల మున్నూరు కాపు కమిటీలను ఏర్పాటు చేయాలని మండల మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు విన్న వించారు. నాలుగు గ్రామాల చిరకాల వాంచ అయిన జాతీయ రహదారి 44నుండి పడకల, కలిగోట్, చింతలూరు చేంగల్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కమిటీళ గురించి చర్చించారు. కార్యక్రమంలో పడకలు సర్పంచ్ శ్రీనివాస్ , చింతలూరు సర్పంచ్ సుకన్య ప్రసాద్, కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, ఉప సర్పంచులు నాయక రాజు జలంధర్ చింతాలురు టిఆర్ఎస్ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బందిపై దుష్ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై దుష్ప్రచారం మానుకోవాలని మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సరైనటువంటి వేతనాలు సౌకర్యాలు కల్పించకపోయినా ప్రజలకు సేవ చేస్తున్న సందర్భంలో ఆసుపత్రి సిబ్బంది అనారోగ్యం పాలవుతున్న సేవ చేయటం మానటం లేదన్నారు. అందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజలు ఆసుపత్రి సిబ్బంది సేవలను గుర్తించాలని కోరారు. సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ వారిపై దుష్ప్రచారం చేస్తున్న వారిపైన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, స్వరూప, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



రోడ్డుపనులు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఉపసర్పంచ్

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని సుభాష్ కాలనీలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డితో కలిసి ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ లింగం దంపతులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, పార్టీ నాయకులు బ్రహ్మదండి చిన్నయ్య, జక్కుల శ్రీను, చిన్న బాల్ రాజ్, గద్దల సాయిలు, రఫీ, ఆనంద్ గౌడ్, పోశెట్టి, మల్లేష్, వార్డ్ సభ్యులు వనజ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌పై కోతుల దాడి

● తీవ్ర గాయాలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని శెట్టిపల్లి ఆటో స్టాండ్ వద్ద బుధవారం సాయంత్రం ఆటో డ్రైవర్‌పై కోతులు దాడి చేశాయి. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని పర్మల తాండకు చెందిన లాలు నాయక్ బుధవారం సాయంత్రం లింగంపేట్ మండల కేంద్రంలోని శెట్టిపల్లి ఆటో స్టాండ్ వద్ద ఉన్నాడు. అతని ఆటో సీరియల్ రావడంతో ఆటో వద్దకు రావడంతో అదే సమయంలో మూడు కోతులు వచ్చి దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే తోటి ఆటో డ్రైవర్లు కోతులను వెంబడించి చెదరగొట్టారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలోని కుర్నాపల్లి గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాతపడింది. గేదె యజమాని పెద్ద మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య పాడి గేదె కుర్నాపల్లి శివారులోకి మేతకు వెళ్లింది. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడింది. సుమారు రూ.70 వేలు నష్టం వాటిల్లినట్టు గేదె యజమాని తెలిపాడు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని సంగోజీవాడి గ్రామానికి చెందిన రాజయ్య (55) గత 20 సంవత్సరాల నుంచి షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కూడా చేయించుకుంటున్నాడు. అయితే గత మూడు సంవత్సరాల క్రితం ఎడమ కాలుకు చేనులో పనిచేస్తున్నప్పుడు జొన్న కొయ్య కుచ్చుటం వల్ల గాయం ఏర్పడి తగ్గకపోవడంతో హాస్పిటల్‌కి వెళ్లగా అక్కడ డాక్టర్ రెండు రోజుల తర్వాత షుగర్ వల్ల కాలుకు ఇన్ఫెక్షన్ అయ్యింది తగ్గకపోతే ఆపరేషన్ చేసి కాలు తీసేయాల్సి ఉంటుందని డాక్టర్ సలహా ఇచ్చాడు. కాగా మనస్థాపం చెందిన రాజయ్య గ్రామ శివారులో గల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేంకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్రకారుడు 'బాలి' మృతి.. కళాకారులకు తీరని లోటు

నవతెలంగాణ-బోధన్

ప్రముఖ చిత్రకారులు 'బాలి' అనారోగ్యంతో మృతి చెందడం చిత్రకారులకు తీరనిలోటని తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింబూరి లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలి చిన్నప్పటి నుంచే చిత్రకళపై మక్కువతో బొమ్మలు గీయడం నేర్చుకున్నారని, ఆ ఆసక్తితో ఆయన గొప్ప చిత్రకారులుగా ఎదిగారని తెలిపారు. 1958లో ఆంధ్రపత్రిక వార పత్రికలలో ఆయన గీసిన మొదటి చిత్రం ప్రచురితమైందని, అప్పటి నుంచి ఆయన ప్రముఖ దినపత్రికలో కార్టునిస్టుగా, ఆంధ్రజ్యోతి వారపత్రికలలో బొమ్మలు గీశారని పేర్కొన్నారు. వేల కొలది నవలలకు బొమ్మలు గీసిన ఆయన తన ప్రతిభను విదేశాలలో ప్రదర్శించారు. ఆయన ప్రతిభకు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2013లో 'హంస' అవార్డును ప్రదానం చేసిందని తెలిపారు. బాలి కార్టున్లు, జోక్‌లు, బాలి కర్మకథ, బాలి కథల పేరుతో ఆయన ఎన్నో రచనలు చేసిన గొప్ప చిత్రకారుడని అభివర్ణించారు. ఆయన మృతి కళాకారులకు తీరనిలోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు డాక్టర్ అంజలి జాంకర్ అంగన్వాడీ కార్యకర్తలకు, సిబ్బందికి ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ ఆరోగ్య మహిళలో భాగంగా స్క్రీనింగ్ థైరాయిడ్ టెస్ట్, హెచ్.పీ టెస్టు, బి12, డి3 వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేసుకోవాలని సిడిపిఓ జానకి తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఈ వైద్య పరీక్షలు చేస్తున్నందున ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక, అర్చన, గంగవేణి, గోపి లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 6వ రోజుకు రిలే దీక్షలు

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన బుధవారం ఆరవ రోజుకు చేరింది. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు బి హనుమాన్లు, కృష్ణ పటేల్, చాట్లవర్ హనుమాన్లు, తేప్ప తుకారం పాల్గొన్నారు.

## బోధన్ ఎంపీడీవోగా తోట పర్బన్న

నవతెలంగాణ-బోధన్



బోధన్ మండల ఎంపీడీవోగా తోట పర్బన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఎంపీడీవోగా వ్యవహరించిన శ్రీనివాస్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన తోట పర్బన్న ఎంపీపీ బుద్దె సావిత్రిని మర్యాద పూర్వకంగా వెళ్లి కలిశారు. నిజాంసాగర్ ఎంపీడీవోగా ఉన్న తోట పర్బన్న బదిలీపై బోధన్‌కు వచ్చారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, మధుకర్ ఉన్నారు.

## ముస్లింలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దేమికలాన్ గ్రామంలో ముస్లిం సోదరులకు సర్పంచ్ దడిగే పౌరాజ్ దుస్తులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇందిరా, ఎంపీటీసీ నర్సవ్వ, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బెస్త సతీష్, గ్రామ సీనియర్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-బిచ్కుంద

ఎండలు తీవ్రతరం కావడంతో ప్రజలకు దాహార్తి తీర్చడానికి భూమి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో అంగడి బజారులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బిచ్కుంద ఎస్సై శ్రీధర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. భూమి ఫౌండేషన్ సభ్యులు ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నారని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం అంగడి బజార్లో, బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్నారని, బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలో అంగడి కావడంతో అంగడి బజార్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తూ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో అంబలి, మజ్జిగతో పాటు స్వచ్ఛమైన చల్లటి తాగునీరు ప్రజలకు అందిస్తున్నారన్నారు. ముందు ముందు భూమి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో స్వచ్ఛత, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలని తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందని ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా భూమి స్వచ్ఛంద సేవా సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్పల్ పండరి, బొమ్మల్ లక్ష్మణ్, బసవరాజ్, భూమి ఫౌండేషన్ స్వచ్ఛంద సభ్యులు బసవరాజ్, పిట్లసాయిలు, రవి, బాసపవన్, బాలు, సంగ్రామ్ గ్రామస్తులు ఉన్నారు.

# జాతీయ ఆహార భద్రత చట్టంపై అవగాహన ఉండాలి



రోగులతో మాట్లాడుతున్న ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి

● రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి

నవతెలంగాణ-దోమకొండ/భిక్కనూర్

ఆహార భద్రత చట్టన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారో, భోజనాన్ని పరిశీలించి, ఆసుపత్రిలోని భోజనం వంట గదిలో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో, నాణ్యమైన భోజనం అందించడం లేదని వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. గర్భిణులకు రావాల్సిన కేసీఆర్ కిట్లను కూడా ఇప్పటివరకు ఏ ఒక్కరికీ అందించలేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ సంగీత్‌పై మండిపడ్డారు. ఇకపై ఆసుపత్రిలో రోగులకు భోజనం అందించే విషయంలో బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రి వద్ద కేసీఆర్ కిట్టు బోర్డులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సరియైన భోజనం అందించాలని, గ్రామాలలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నిబంధనల ప్రకారం ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం ఏ విధంగా అమలు చేయాలని మండల అధికారులను అడుగగా వారు సమాధానం చెప్పకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార భద్రత చట్టం అమలకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో ఎన్ని రేషన్ కార్‌లున్నాయో తహసీల్దార్ కౌశికరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయన్న, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, సర్పంచ్ అంజలి, ఎంపీపీ శారదా ఎంపీడీఓ చిన్న రెడ్డి, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

**గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేయాలి..**

**భిక్కనూర్ :** రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లను సరైన సమయంలో అందజేయాలని, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్ముల తిరుమల్‌రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, డిఆర్‌డిఓ పిడి సాయన్న, జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా ఉప వైద్యాధికారి చంద్రశేఖర్, ఎంపీడీవో అనంతరావు, వైద్యాధికారి యేమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి చంద్రశేఖర్ వైద్య సిబ్బంది ఉన్నారు.

# కరెంట్ కట్ చేయొద్దు

● ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-సదాశివనగర్

ఎస్సీలు కరెంట్ బిల్లులు బాకీ ఉంటే కరెంట్ కట్ చేయవద్దని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎ.ఈ ధర్మారెడ్డికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో కరెంట్ సమస్యలు ఉంటే తొందరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. కరెంట్ బిల్లులు వసూలు చేసినట్టు సర్వీస్ కూడా ఉండాలని సూచించారు. తహశీల్దార్‌కు సర్పంచ్‌లు ప్రశ్నల వర్షం కురిపించారు. బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని తహసీల్దార్ ధన్వల్‌ను ప్రశ్నించారు. ఆయన ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఆన్లైన్ పద్దతి మారిందని సూచించారు. వెంటనే సర్పంచ్‌లు స్పందిస్తూ చనిపోయిన వారికి బియ్యం వస్తాయి, బతికున్న వారికి బియ్యం రావా అని ప్రశ్నించారు. సదాశివనగర్‌లో ఉర్దూ మీడియం పాఠశాలను నడిపించాలని ఎంఈఓ యోసఫ్ సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మొహినోద్దిన్, మండల రైతు కన్వీనర్ ఎలేటి భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ గొప్ప పథకాలు

● చెక్కుల పంపిణీలో తహసీల్దార్ అనిల్ కుమార్



చెక్కులు అందజేస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-మద్నూర్

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ గొప్ప పథకాలని తహసీల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు షేక్ గఫర్, మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్సీ పటేల్, పార్టీ ప్రధాన కార్యదర్శి వై.గోవింద్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మార బాల్‌రెడ్డి అధ్యక్షతన ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, సుమలత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కాపాడుకుంటాం

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూర్పు రాజు

నవతెలంగాణ-గాంధారి

కార్యకర్తలను కాపాడుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూర్పు రాజు అన్నారు. బుధవారం మండలంలోని నేరల్, నేరల్ తాండ, నాగులూర్, చద్మల్, చద్మల్ తండా, బిర్మల్ తండా, లొంక తండా దుర్గం, గుజ్జుల్ తండా గ్రామపంచాయతీల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నేరల్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా ఉండి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు షరీఫ్, సదాశివనగర్ మండల అధ్యక్షుడు లింబగౌడ్, బాన్సువాడ పీసీసీ డెలిగేట్ రాజిరెడ్డి, నాయకులు ఆళ్ల సాయిలు, మారుతి, అబ్బాషేక్, అయూబ్, సుద్దాల లక్ష్మణ్, చిమ్మని సాయిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తూర్పు రాజు

# 28న బోధన్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలు

● మహనీయుల ఉత్సవాలకు ఏసీపీకి ఆహ్వానం

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 28వ తేదీన బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహజన సోషలిస్టు పార్టీ, ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్‌కు, పట్టణ సీఐ ప్రేమ్ కుమార్‌కు, తహసీల్దార్ వరప్రసాద్‌కు, మున్సిపల్ కమిషనర్ ఖమర్ ఆహ్మద్‌కు ఆహ్వాన పత్రం అందించారు. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలకు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఇతర మహజన నేతలు హాజరవుతున్నారని నాయకులు తెలిపారు.

కావున బోధన్ డివిజన్‌లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నేతలు సురేష్, భూమయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు భరత్, నల్వాల కృష్ణ, నల్వాల విజయ్, బండారి సాయిలు, గంధమాల చంద్రయ్య, మాదిగ మేధావుల ఫోరం జిల్లా సహాయ కార్యదర్శి లింబూరి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



ఏసీపీ కిరణ్ కుమార్‌కు ఆహ్వాన పత్రం అందిస్తున్న నాయకులు

## మండుతున్న ఎండలు

● ఇంట్లో తల దాచుకుంటున్న వృద్ధులు

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలో గత ఐదు రోజుల నుంచి ఎండలు మండిపోతున్నాయి. దీంతో ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇండ్లల్లో తలదాచుకుంటున్నారు. ఎడపల్లి మండలంలో సుమారుగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత తీవ్ర ప్రభావం ఉండడం పట్ల జనాలు ఇంట్లో నుంచి బయటకు రాలేకపోతున్నారు. మండలంలోని ఎడపల్లి పాత బస్టాండ్ చౌరస్తా, మంగళ్‌పాడ్, సాటాపూర్ గేటు, జానకంపేట్ చౌరస్తా ప్రాంతాలలో నిత్యం సాయంకాలం జనాలతో కిటకిటలాడేది. ఎండలు మండిపోతుండటంతో రద్దీ ప్రాంతాలు నిర్మానుష్యంగా మారుతున్నాయి.

## కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోందని సర్పంచ్ వెలుమల సునీత నరసయ్య పేర్కొన్నారు. ఈనెల 11 నుంచి ప్రారంభమైన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసయ్య, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తిప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి రూ. 11,000 ఆలయ చైర్మన్ సిద్దరాములుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల నాయకులకు దళిత యువరత్న అవార్డు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం తగ్గెల్లి గ్రామానికి చెందిన మచ్చూరి దేవేందర్‌కు, హూన్స గ్రామానికి చెందిన అలోక్‌కు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, సీడబ్ల్యూసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి పరిమి కోటేశ్వరరావు వారికి దళితయువరత్న అవార్డులను అందించారు. ఈ సందర్భంగా మచ్చూరి దేవేందర్ మాట్లాడుతూ దళితుల సామాజికవర్గాల, నిమ్నవర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతున్న తమ సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ ఈశ్వర్ ఉన్నారు.

## షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా సరుకులు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని మల్లుపల్లి తండాలో ఇటీవల లంబాడి భాస్కర్‌కు చెందిన నివాసపు గుడిసె దగ్ధమైన విషయం తెలుసుకొని షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, బియ్యం, బట్టలు, వంట సామాగ్రిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, సురేష్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-గాంధారి

అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా గాంధారిలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బందికి బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, గాంధారి అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలి

ఎస్సై డి.సుధాకర్

నవతెలంగాణ-గాంధారి

మండల పరిధిలోని గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాల పట్ల జాగ్రత్త వహించాలని గాంధారి ఎస్ఐ డి.సుధాకర్ కోరారు. ఈ వేసవిలో పాఠశాల, కళాశాలలకు వేసవి సెలవులు ప్రారంభమయ్యాయని ఈ నేపథ్యంలో విద్యార్థులు ఈత కొరకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయని కావున పిల్లలను ఒంటరిగా వెళ్లనివ్వవద్దని సూచించారు. ఈత నేర్చుకునే వారు నిపుణుల సమక్షంలో నేర్చుకోవాలని ఆయన సూచించారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాల బారిన పడితే వెంటనే గాంధారి పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని ఆయన తెలిపారు.

## భూమికోసం రాస్తారోకో

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఇచ్చిన పట్టాలకు.. ప్రభుత్వ అధికారులు భూమి చూపడంలో నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బాన్సువాడ బోధన్ వెళ్లే రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామానికి చెందిన మత్స్యకారులకు ప్రభుత్వం గతంలో రెండు ఎకరాల 20 గుంటల భూమి పట్టాలిచ్చింది. పట్టాలు ఇచ్చిన సర్వే నంబర్లో అధికారులు సర్వే చేసి ఇవ్వాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకపోవడంతో మాభూమి మాకు ఇప్పించాలని గత 24 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని బాన్సువాడ డివిజన్ సీపీఐ(ఎం) నాయకులు జే రవీందర్ ఆరోపించారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-ముప్కాల్**

మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను బుధవారం మండల అధికారులతో కలిసి ఎంపీపీ సామ పద్మ పంపిణీ చేశారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన 37మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, స్థానిక సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, తహసీల్దార్ విక్రమ్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, కొత్తపల్లి, నల్లూర్ ఎంపీటీసీలు జోషి వెంకట్ రాజ్, సత్యనారాయణ, రెంజర్ల, వేంపల్లి, వెంచిర్యాల సర్పంచులు ఆకుల రాజేశ్వర్, మట్ట సందీప్, జక్క మల్లు బాయి గంగాధర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 24న పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

ఈనెల 24న ప్రతి పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎలా చదువుతున్నారు అనేది తల్లిదండ్రులకు తెలిపాల్సిన బాధ్యత మనపై ఉంది కాబట్టి ఎట్టి పరిస్థితులలో 24న తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల చదువుపై తల్లిదండ్రులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఇంకా ఏ విధంగా చదివితే బాగుంటుందో పలు సూచనలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తెలిపారు.

# బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- **ఇందల్‌వాయి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్**

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా బ్యాంకు ద్వారా అందజేస్తున్న ఇన్సూరెన్స్, రుణాలు, ఇతరత్రా వాటిని సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా రుణాలు చెల్లించి సహకరించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇందల్ వాయి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఇందల్ వాయి మండలంలోని గండి తండా, త్రియంబక్ పేట్ తండా లలో ఉపాధి హామీలో అటవీ ప్రాంతంలో పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారికి బ్యాంకు ద్వారా అందజేస్తున్న పతకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంకు ఆర్డిఓ కుషాల్ పవార్ మాట్లాడుతూ పి ఎం జె జె బి వై 436 రూపాయలు, పిఎంఎస్బిఐ 20 రూపాయలు చెల్లించి ఏడాది పాటు బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చున్నారు. ప్రమాదవశాత్తు, సాధారణంగా బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నవారు మృతి చెందితే వారి వారసుల కుటుంబానికి వేర్వేరుగా రెండు లక్షల రూపాయలు అందుతాయన్నారు. రైతులు పంటలపై తీసుకున్న పంట రుణాలను చెల్లించి తిరిగి రుణాలు పొందే వెసులుబాటు యూనియన్ బ్యాంక్ కల్పిస్తుందన్నారు. ఖాతాదారువే కాకుండా కుటుంబం మొత్తానికి ఆరోగ్యంకోసం ఇన్సూరెన్స్ చేయించుకొని అనారోగ్యం పాలైనప్పుడు ఉపయోగ పడు తుందన్నారు. బంగారం, నూతన గృహ నిర్మాణం, ఉన్నత చదువుల పై సులువైన పద్ధతిలో రుణాలను పొందవచ్చని తెలిపారు. అవగాహన సదస్సులో సర్పంచ్ కుమార్ నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్

## వాక్సిన్‌తో రక్ష

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



చిన్నారులకు టీకాలు రక్షణ కల్పిస్తాయని జిల్లా ఆస్పత్రి భవనం గోడపై వేసిన చిత్రం ఆకట్టుకుంటుంది. ఆసుపత్రి అనగానే ఆందోళన చెందకుండా ఆనందంగా వైద్యం చేయించుకోవచ్చు అని, వైద్యులు ప్రేమతో స్నేహపూర్వక మైన వైద్యాన్ని అందిస్తారనే సందేశాత్మక చిత్రాన్ని నిజామాబాద్ గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ గోడపై వేయించారు. 119 అడుగుల ఎత్తులో వేసిన ఈ చిత్రం దక్షిణ భారత దేశం లోనే ఎత్తయిన చిత్రం కావడం విశేషం. చిన్న పిల్లల వాక్సినేషన్ సమయానికి అందించడానికి గుర్తుగా ఈ చిత్రం ఆకట్టుకుంటుంది.

## ముస్లింలకు రంజాన్ దుస్తుల పంపిణీ




దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం తరపున సరఫరా చేసిన రంజాన్ కానుకలను ముస్లింలకు పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ రంజాన్ దుస్తులను అందజేశారు. 200 ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు మారు శంకర్, సక్కారం అశోక్, పెండే ప్రభాకర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాలేరు శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు పిప్పర అనిల్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు సుమన్, పాలెపు రవి కిరణ్, పేరం లింబాద్రి, మహేష్, నోముల నరేందర్, కొత్తపల్లి రఘు, సుంకరి మురళి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కోచింగ్‌లపేర కార్పొరేట్ కాలేజీల దోపిడీ

**ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజు**

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

షార్ట్ టర్మ్ ఎంసెట్ అండ్ జేఈఈ మెయిన్స్ కోచింగ్ పేరుతో కార్పొరేట్ కాలేజీలు దోపిడీకి పాల్పడుతున్నాయని ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడువరదబట్టు వేణురాజ్ విమర్శించారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యా సంవత్సరం ముగిసిపోయినప్పటికీ షార్ట్ టర్మ్ ఎంసెట్ అండ్ జేఈఈ మెయిన్స్ కోచింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నాయని అన్నారు. ప్రవేశం పొందేటప్పుడే ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అండ్ ఐఐటి అని ప్రత్యేకంగా ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. సివిల్స్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చే సంస్థలు సంవత్సరానికి 60 వేల నుండి 70 వేల వరకు రుసుంను వసూలు చేస్తున్నాయని అన్నారు.

కానీ కేవలం ఒక నెల షార్ట్ టర్మ్ కోచింగులు ఇప్పిస్తామని 15 వేల రూపాయల పైన ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే సంస్థలుగా పేర్కొంటూ ఎప్పుడో ఒకసారి వచ్చిన ర్యాంకులను చూపెట్టి ప్రతి సంవత్సరం తమ కళాశాల నుండి పదుల సంఖ్యలో ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అండ్ ఐఐటి లో సీట్లు సంపాదించారని తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడు కుంటు న్నారన్నారు. ఇలాంటి వాటిపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వేణురాజ్ డిమాండ్ చేశారు. లేదంటే కార్పొరేట్ కళాశాలల భవనాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## చెక్కులు పంపిణీ



చెక్కులు అందుకున్న లబ్దిదారులు

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, తాహసిల్దార్ సురేష్ అందించారు. 72 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మారు శంకర్, సక్కారం అశోక్, పెండే ప్రభాకర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాలేరు శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు పిప్పర అనిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎదుట నిరసన

**నవతెలంగాణ-ఆర్మూర్**

ఎమ్మెల్యే ప్రోద్బలంతో మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపిస్తూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహారెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీలో అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించడం, భూములను ఆక్రమించడం సామాన్యంగా మారిపోయిందన్నారు. దీనిపై ఉన్నత అధికారులకు, కలెక్టర్, కమిషనర్ కు పలుమార్లు తెలియజేసిన చర్యలు తీసుకోకపోవడం అవినీతి ఏ స్థాయి లో రాజ్యమేలుతుందో అర్థమవుతుందన్నారు. కొటార్మూర్‌వద్ద రిగేషన్ స్థలంలో ఆర్డీవో సర్వే చేసి మార్క్ చేసిన అక్రమ కట్టడం నిర్మాణం యధేచ్ఛగా జరుగుతుందని, దీని వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని విమర్శించారు. 2018లో టియుఎఫ్ఐడిసి ద్వారా విడుదలైన 70 కోట్ల రూపాయలను వాటినే మళ్ళీ ఈరోజు కొత్తగా విడుదల చేస్తున్నట్లుగా జీవో వచ్చిందని ఎమ్మెల్యే పట్టణ ప్రజలకు ప్రజలను మోసం చేయడంలో రాటుతేలిపోయాడని దుయ్యబట్టారు. మున్సిపాలిటీ అవినీతిపై విచారణ చేపట్టాలని. తైబజార్ టెండర్లో సైతం అవినీతికి పాల్పడ్డారని, టెండర్ వ్యక్తి ఇంకా లక్ష రూపాయలు బాకీ ఉన్నప్పటికీ వ్యాపారుల దగ్గర, వర్తకుల దగ్గర డబ్బులు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. పెర్కిట్ లోని 36 ఎకరాల అక్రమ లేఅవుట్ లో నాటు కాలువను కబ్జా చేసి మురికి కాలువ నిర్మించిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే ఒత్తిడే కారణమని ఆరోపించారు. వెంటనే అవినీతి అక్రమాలపై విచారణ చేయించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బిజెపి సీనియర్ నాయకులు ద్యాగ ఉదయ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బ్యావత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




నిరసన చేపడుతున్న నాయకులు

## రక్ష స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జిరాయత్ నగర్‌లో గల విద్యా హైస్కూల్ ఆవరణలో అవ్వకు బువ్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నెలవారీ కార్యక్రమంలో భాగంగా పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. దాదాపు 54 మంది పేదవృద్దులకు బియ్యం అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కర్యక్రమం ద్వారా పేద వృద్దులకు తమవంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి, కార్యనిర్వాహక కార్యదర్శులు బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, బండారి నరేశ్, సభ్యులు ఖోడే శ్రీనివాస్, రాజేష్, భాస్కర్, అలీమ్, సంజీవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలను సంరక్షించుకోవాలి



వైద్యులకు సన్మానం

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

దంతాలను ప్రతి ఒక్కరు సంరక్షించుకోవాలని, ఏదైనా అవసరం, ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే దంత వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని దంత వైద్యులు పేర్కొన్నారు. నగర శివారులోని నాగారం వద్ద ఉన్న మేఘన డెంటల్ కాలేజ్ సౌజన్యంతో ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఏదైనా ఇబ్బందులు కలిగినప్పుడల్లా చికిత్స పొందాలన్నారు. దంతాల పోయిన తిరిగి కొత్త వాటిని పెట్టుకోవచ్చని సూచించారు. వైద్యశిబిరానికి సర్పంచ్ లోలం సత్యనారాయణ, ఉపసర్పంచ్ రఘునాథన్ రాము ఎంతో సహకారం అందజేశారని వారన్నారు. అనంతరం వైద్య సిబ్బందిని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు.

# ఇందూర్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

**నవతెలంగాణ-బోధన్**

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ఇందూర్ హైస్కూల్లో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కిల్స్ ఫర్ అడలెన్స్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న 402 మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించి లయన్స్ ప్రతినిధులు అభినందించారు. అలాగే ఉత్తమ ప్రతిభ చూపిన వేదశ్రీ ,విజయపాల్ కు ప్రత్యేక జ్ఞాపిక , సర్టిఫికెట్ ను అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్, లయన్స్ క్లబ్ ముఖ్య ప్రతినిధులు లక్ష్మి, శ్రీనివాస్, నారాయణ ,శ్యాంసుందర్, శ్రీనివాసరాజు, థామసయ్య తదితరులు పాల్గొన్నారు.




ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమోంటోలు అందించిన దృశ్యం

## అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**నవతెలంగాణ-కంఠేశ్వర్**

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా బుధవారం పీవీఆర్ మల్టీప్లెక్స్, వేణుమాల్, బీబీసీ హై స్కూల్ ఆవరణలలోని ప్రజలకు అగ్నిమాపక ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగరావు అవగాహన కల్పించారు. వివరించారు. ప్రజలకు ఫైర్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ ట్రేనింగ్ గురించి తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మధు (ఎల్ఎఫ్), నర్సయ్య (డీఓపీ), సురేష్ (ఎఫ్ఎం), ప్రశాంత్ (ఎఫ్ఎం) తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**మదన్మోహన్ రావు**

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మస్జిద్లో ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మదన్ మోహన్ రావు బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం యువకులు, నాయకులు ఉపవాస దీక్ష విరమించి పళ్ళు ఫలాలు తిన్నారు. అనంతరం మదన్ మోహన్ రావు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో 30 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌విందులో ముస్లింలు